# మైసమ్మ సెప్పిన సైన్మా కత

"ఇద్గో సూడు మైసక్కా! ఈనాడొచ్చే సైన్మాల్ ఎందుకూ పనికిరాని బేకార్ సైన్మాల్! ఒక్క దానిలో కథ ఉండద్. జమాన టైంల అచ్చినయ్యైతే జర స్టోరిల్ మంచిగుండెడ్వి. ఆటల్ పాటల్ జబర్దస్తుగుండెడ్వి. థూ! గిప్పుడైతే సైన్మాకి ఉరుక్కుంటుపొయ్యి, లైన్ల నిలవడి టిక్కెట్‌కొని సూసిన! నీతల్లి అంతా గలీజ్" అంది పోచమ్మ.

పాన్ తింటున్నదల్లా మైసమ్మ ఉమ్మి "అవునక్కా! మంచిగా యాజ్జేసినవ్! నేగూడ మొన్నకొత్తోళ్లతో ఒక సైన్‌మా అస్తే పొయ్యి సూసిన. గదంతా అసల్ సైన్మానే గాకుండె. అత్కులబొంత లెక్కనుండె. ఆ హీరోయిన్ పోరుంది సూసినావ్. పూరా సైన్మాలో వంటినిండ బట్టనే గట్టకపాయె! పైగా పెదాలకదుపుడికి, గామెసెప్పిన డైలాగులకి ఎక్కడా పొంతన లేకపోబట్టె. గప్పట్నించి నేసైన్మా సూసుడు బంద్ జేసిన. జెమ్నిల, ఈటీవిల అచ్చే సీరియల్స్‌నే గవెంత జీల్లపాకం లెక్క సాగిన సూస్తున్న. టైంపాస్ గావలెగామళ్ళ!" అంది మరో రెండు ఆకులూ, వక్కలు నోట్లోకి తోసేస్తూ.

అప్పుడే పోచమ్మ కొడుకు యాద్గిరి ఇస్కూల్ నుంచి పుస్తకాలు తీసుకుని లోనికి వచ్చాడు. పోచమ్మ అనుమానంగా కొడుకుని చూస్తూ "ఏందిరో ఈటైంలో అచ్చినావ్! ఇస్కూల్‌కి డుమ్మాకొట్టొచ్చినావ్ బిడ్డా! లేక బీమారొచ్చిందా! సప్పుడు సెయ్యకుండా ఇంట్లోకి బోతున్నావ్! కతేంది" అని అడిగింది.

"గదేంలేద్! గీదినాన ఒకత్త సైన్మా రిలీజ్ అయినాది. గందుకని క్లాసుకుపోరగాండ్లు ఎక్కువగ హాజర్‌కాలే! పంతులు క్లాసు కేన్సిల్ సేసి మిగిలినోల్లతో నన్నూ నాదోస్తుల్నీ ఇంటికి పొమ్మనితోలిండు. ఇంగ అక్కడుండి నేనేం సేసేది. అందుకే తిరిగి అచ్చినా! ఇప్పుడన్నా నీకు సమజయ్యిందా" అన్నాడు యాద్గిరి.

"సానా మంచిగుంది బిడ్డా! గిన్ని పైసల్ కర్చువెట్టి అంగ్రేజి ఇస్కూల్‌లో సద్విపిస్తుంటే. రోజూ ఈ లెక్కన పాటాలు జరగక్కపోతె సద్వులెట్లొస్తాయ్! ఇదక్కా ఈల్ల సద్వుల ముచ్చట" అంటూ నొచ్చుకుంది పోచమ్మ.

డా॥ మంతెన సూర్యనారాయణ రాజు

మైసమ్మ పాన్‌తింటూ ఉమ్మి దూరంగా ఊసి లోనికెళ్తున్న పోచమ్మతో చెప్పి తాను ఇంటికి పోదామని మళ్ళీ ఆగింది. వెళ్తున్నదల్లా పోచమ్మ వెనక్కొచ్చి "మైసక్కా లష్కర్‌ల, గదే సికింద్రబాద్‌ల మా అన్న దోస్తొకడు సైన్మా ప్రొడ్యూసరున్నడు. ఆని తానికి నిన్ను తోల్కపోతా! నీకు కతల్ సెప్పుడు మంచిగ వచ్చుగదా! ఆనితో నీగురించి ఫోన్‌సేసి సెబ్త! ఒక మంచి సైన్మా కత నువ్వు సెప్పాలి" అంది.

ఆశ్చర్యంతో మైసమ్మ "ఏంది నేను సైన్‌మాకి కత సెప్పగలనా! కతలు రాసుడన్నా, సెప్పుడన్నా తమాషా అనుకున్నవ్! నన్ను పరేషాన్‌జేస్తున్నవ్! సిన్మాకత సెప్పాలంటే దానికెంత జబర్‌దస్త్ దిమాఖ్ ఉండాలె" అంటూ ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

"అరె చుప్! గీనాడొచ్చే పాడు సైన్మాల కతలని సూస్తున్నవ్‌గా! ఆనితో పోలిస్తే నువ్వేం సెప్పినా, ఎట్ల సెప్పినా మంచిగ సెప్పగలవ్. ఆ నమ్మకం నాకుంది. నాతో నిన్ను తీస్కపోతా! నా ఇజ్జత్ నువ్వు నిలవెడతావనే రమ్మంటున్న, ఫికర్ చెయ్యకు"

"గట్లైతే నన్ను ఆనిదగ్గరకు తోల్కానిపో! అవుమల్లా! నేసెప్పిన సైన్‌మా స్టోరీ నచ్చితే పైసలిస్తడంటవా!" అనుమానంగా అడిగింది మైసమ్మ. "తియ్‌మల్లా! గదేంది. పైసల్‌లేకుంట వట్టిగ ఎవలన్నా కతల్‌సెప్తరా! మంచిగుంటే నచ్చితే లచ్చల్ లచ్చల్ ఇస్తారక్కా" అంటూ భరోసా ఇచ్చింది పోచమ్మ. ఈలోగా ఆమె భర్త ఎడ్డెన్న బర్రెలకు పశుగ్రాసం తీసుకొచ్చాడు. ఇద్దరూ ఎవరిదార్న వారు వెళ్ళిపోయారు.

❖ ❖ ❖

నిక్కర్ కట్టుడు షురూజేసినప్పట్నుంచీ హీరోపోరడు సాన కష్టాల్ బడ్తూ సిన్నా సిత్కా పనుల్‌సేస్తూ పైసల్ సంపాయిచ్చుడు మొదల్వెడతాడు. ఖాలీ దొర్కినప్పుడల్లా ఓ ముసలి పంతులు దగ్గర రాత్రి సద్వు సదువుతూండు. పెద్దగైనంక కాలేజ్‌కి పొయ్యి పెద్ద సద్వుల్ సదవాలని ఉంటది, గాని ఆనితాన అందుకు సరిపాయే పైసల్ ఉండవు. ఎట్టన్నా సదువుకోవాలని ఓ బడా రియల్ ఎస్టేట్ యాపారి, రౌడీ అయినా సేట్ దగ్గర కొల్వుకు కుదురుకుంటడు. ఆనికి గీపోరడు తల్లోనాలుక మాదిరి నడ్సుకుంటూండు. ఎట్లైతే రాత్రి అదేనయ్యా నైటు కాలేజీల సదవబట్టిండు, డిగ్రీ పాసయితాడు. ఉన్న

ట్టుండి ఆని యజమాని సేట్ సడెన్‌గా సస్తడు. ఆ చచ్చి నోని పేరేదో నీకు నచ్చింది పెట్టుకోమల్లా.

హీరోపోరడు జరంత తెల్విలెచ్చుకుని తనింక న్యాయంగా బతకాలని, ఇజ్జత్‌గా బతకాలనే నిర్ణయాని కొచ్చిండు. సెడ్డపన్లు సేసుడు బంద్‌జేసిండు. తనే స్థలాలు కొనిపించి, అమ్మించి ఆ కమీషన్లు జమసేసుకుని లచ్చుల్ లచ్చుల్ పైసల్ సంపాయిస్తడు. అప్పుడుగానికి ఓ దుష్మన్‌గా భూకబ్జాదారుడొకడు తయారయితడు. గదే విలన్ అనుకోరాదు!

గుడంబా యాపారం సేస్తాడు, కబ్జాలు చేస్తూ, సెటిల్మెంటులు అంటి బద్మాష్ పనులు సేస్తుంటడు. ఆనికో ఖూబ్‌సూరత్ సెల్లెలుంటది.ఆ పోరిని ఎక్కడో పార్కులో ఒంటరిగా వుండగా హీరోపోరగాడు సూస్తాడు. మనసు సెదిరి మొహబ్బత్ పుట్టి ఒకరితో ఒకరు మాటల్ కలుపుకుంటరు. కల్లో ఆల్లిద్దరూ ఒక డూయెట్ పాడు కుంటరు. ప్రేమ పెరిగి పెరిగి, సెల్‌ఫోన్లల మాట్లాడు కొనుడు, సైన్మహాళ్ళలో కలుసుకొనుడు సేస్తుంటరు.

తన సెల్లి ఆనితో ఆడుతూ, పాడుతూ తిరగడం ఆ ఇలన్ గదే ఆ కతర్‌నాక్‌గాన్కి ఎర్కైతది. పల్లునూరి సెల్లిని ఆనితో కల్సుడు బంద్‌జెయ్యమం టడు. ఆమె ఇనదు. ఆనితో తిరుగుడు బంద్‌సెయ్యకపోతే హీరో పోరడింటికి పోయి ఇలన్‌గాడు లొల్లిజేసి, కొట్టబోయి సావు దెబ్బలు తిని తిర్గిఅస్తడు. సెల్లీ నువ్వు ఇకనుంచి ఆనితో తిరుగుడు ఆపమని ఆర్నింగ్ ఇచ్చిండు. ఆ పోరి ఆడులేకపోతే నేసస్తనంటది. నాలుగు దెబ్బలు కొట్టిండు ఆమెను కొన్ని దినాలు ఆల్లిద్దరూ కలవడం బంద్‌జేసిన్రు.

తన షాదీకి అన్న ఇంగ ఒప్పుకోడని ఆ హీరోయిన్ పోరి బిలేడ్‌తో వల్లంత సీరుకుని కరాబుసేసుకుంటుది. ఇలన్‌గాడు సానా పరేషాన్ అయితడు. జల్దీగాతన సెల్లిని దవాఖానాకు తీస్కెల్లి డాక్టర్‌సాబ్‌కి చూపిస్తడు. వైద్యం సకాలంలో జర్గి పోరి బతుకుద్ది. ఇంటికి తీస్కొచ్చి, గదిలోపెట్టి దర్వాజబంద్ జేస్తడు. అట్ల అయిన ఆలిద్దరూ సెల్‌ఫోనులల్ల మాట్లాడకుంటుంటరు.

ఇలన్‌గాడు సెల్లి మాటాడుతున్న సెల్‌పోను లాక్కోని కోపంతో దాన్ని బైటకు ఇసిరేస్తడు. అదిబొయ్యి జీప్‌మీద ఎల్లే ఎస్.ఐ సేతికి తాకుతది. దాన్లోంచి వచ్చే మాటలు యిన్న ఆ పోలీసాఫీసర్ ఇక్కడేదో గృహహింస జరుగు తోందని ఇలన్ ఇంటికెల్తాడు. దర్వాజ బజాయించిండు. దర్వాజ తెర్సినంక ఆ హీరోయిన్ పోర్ని పోలీస్టేషన్‌లకు గుంజుకుపోయిండు. అంత కుసిగా సైన్మాకత చెబుతున్న మైసమ్మ మాటలకు అడ్డంవస్తూ నిర్మాత "అక్కా

# మనిషి-మనసు

మనసు...
మనుషుల్ని దాటుకుంటూ
అభిమానాన్ని చంపుకుంటూ
నవ్వుకుంటూ... నవ్వులపాలవుతూ
కనబడక... కనబడనీయక
కళ్ళుతుడుచుకుంటోంది ఈ సమాజంలో...

మనిషి
బాధల్ని దాచుకుంటూ
బరువుల్ని పంచుకుంటూ
బాల్యాన్ని తలుచుకుంటూ
నవ్వలేక... నవ్వించలేక
నిలవలేకపోతున్నాడు... ఈ సంసార సాగరంలో...

మనసుంటే మనిషి బతకలేడు
మనిషంటే మనసు భరించలేదు
ఉలిక్కిపడ్డ ఉల్కలా వుంది జీవితం...
వర్షపు చినుకు కోసం తపిస్తున్న చెట్టులా వుంది వాస్తవం

ఇప్పుడు నవ్వుకునేందుకు పలువరుస అక్కరలేదు
మనసారా ఏడ్చుకునేందుకు కళ్ళే అవసరంలేదు
ఎదుటివారిపై నిందలు మోపేందుకు ఆలోచనతో పనిలేదు
తనకుతానే మురిసిపోయేందుకు వయసుతో నిమిత్తంలేదు

ఇవి మానవ స్థైర్య అనుభూతులు
మనసును మట్టిముద్దను చేసే ఆటలు
నిలబడవని తెలిసి సమయాన్ని నిర్దేశించే నిర్ణయాలు
ఎప్పుడు నేల రాలిపోతామో తెలియని మిడిమిడి జ్ఞానాలు

పుట్టినపుడు ఒంటరితనమే
గిట్టినపుడు ఒంటరితనమే అంటారు కానీ...
మనిషి బతికినంతకాలం ఒంటరివాడే
మనసున్నంతకాలం బాధలోలుడే...

శైలజామిత్ర

## ఆనందో బ్రహ్మ

నేస్తం!

నిన్ను కాల్చిన కష్టాల్ని లెక్కించుకోకు
జరిగిపోయిన సుఖాల్ని స్మరించుకో
కారిపోయిన కన్నీళ్ళను తలచుకోకు
నవ్విన చిరునవ్వులెన్నో తలంచుకో
దొరకని తీపి సుఖంకోసం తపించకు
చేతిలోని చేదులోనే మాధుర్యాన్ని రుచిచూడు
బ్రతుకులో యెన్నిరోజులు గడిచాయన్నదికాదు లెఖ
ఎన్నిగంటలు మంచిగా
ఎన్నిక్షణాలు మానవత్వంతో
ఎన్ని నిముషాలు ఆనందంతో
ఎన్ని సెకండ్లు సుఖంతో
బ్రతికావో గుర్తుంచుకో.
నీకెవ్వరూ మేలు చేయలేదని
నిన్నెవరూ ఆదరించలేదని
వడలి, వాపోయే ముందు
నీవెంతమందికి మేలుచేశావో ఆలోచించు
చెట్టున రాలిన ఆకులెన్నో ఎవరిక్కావాలి నేస్తం
ఎన్ని పూలు విరిశాయో కావాలిగాని
ప్రకృతి కోరేది ఆనందం
ప్రకృతిలో వుండేది ఆనందం
ప్రకృతిలో మిగిలేది ఆనందం
ఆనందం పరబ్రహ్మ స్వరూపం
రంగు, రుచి, రూపం లేనిది
వెలలేనిది, వాసనలేనిది
కొలవలేనిది, కొనలేనిది
అందుకే ఆనందంగా బ్రతుకు
అందరికీ 'ఆనందం' పంచు

*అయినాల కనకరత్నాచారి*

చాతాపించేదా!'' అడిగిండు.

''అట్లనే తమ్మీ! గరమ్ గరమ్‌గ ఉండాలచా! మల్లీకత సెప్పుడులో మద్దెల మాటాడినవంటే బిడ్డా నా మూడు కరాబైతది'' అంది. వెంటన్ బాయ్ చేత రెండు చాయ్‌లు తెప్పించాడా నిర్మాత. ఇద్దరూ టీ సిప్‌చేస్తూండగ మైసమ్మ నిర్మాతతో కత ఇక్కడితో ఇంటర్‌వెల్‌కు అస్తది అంది.

మైసమ్మ రెండు ఆకుల్లో సున్నంరాసి వక్కలువేసి నములుతూ దూరంగానే ఉమ్మేసి తిరిగివచ్చింది. పోలీస్ స్టేషన్‌లో ఆలిద్దరికీ ఎస్.ఐ. సాబ్ పెండ్లిజేస్తడు. ఇద్దరికీ మైనారిటీ తీరిందని ఆల్లు సెబితే ఆమె అన్న అంగీక రించకపోయిన పెండ్లి అయితది. ఆ ఇలన్‌కి సెల్లి మగని మీద కోపంపోదు. బావ యాపారంలో నష్టపోయేలా చేస్తడు. ఇంకా ఎన్నో బేకారు పన్లు చేపిస్తాడు. అంతేగాదు హీరోయిల్లు బాంబులెట్టి పేల్చబోయిండు. కాని ఆ బాంబుపేలదు. బాంబు ఇలనే పెట్టించిండని తెలిసి పోలీసోల్లు అన్ని అరెస్టు జేస్తరు.

ఎట్లైతే ఇలన్‌గాడు పైసల్ కర్సువెట్టి బెయిల్‌మీద బైటికొస్తడు. హీరోపోరడి తాలూకు ఖాలీ జాగలో తన మంది మార్బలంతో గుడిసెల్ గట్టిపిస్తాడు. గప్పుడు హీరో కూడా ఊకోకుండా ఆల్లనందర్నీ తన మనసులనెట్టి తన్ని తరివేస్తడు. మళ్ళీ ఇలన్‌ని జైలుకు పంపిస్తడు బావ. సెల్లి గర్భవతి ఐతది. హీరోయిన్ పోర్కి శ్రీమంతం సుట్టు పక్కలోల్లు జోర్‌దార్‌గా చేయిస్తరు. ఓ పాట నడుస్తుంది. ఎన్ని కిర్‌కిర్లు సేసిన ఇలన్ హీరోగానికేంగాదు. నెలల్ నిండి ఇలన్ సెల్లికి పురుడొచ్చి కొడుకు పుడతడు.

ఇలన్‌గానికి శిక్ష పూర్తై ఇంటికి అస్తడు. మేనల్లుని చాటుమాటుగా చూసి పోతుండగా హీరో వచ్చి అల్లుని చోర్‌వాదిరి సూసి పొయ్యేకంటే దొరలాగ సూసి పోవచ్చుగా అంటూ బామ్మర్దిని చేయిపట్టుకుని లోపల్కి గుంజుకుపోతడు. అల్లుని చూపిస్తూనా కొడుక్కి నీ పేరు పెట్టిన అన్నా అని హీరోయిన్‌పోరి ఆ ముచ్చట అన్నకు చెప్తది. ఇలన్‌గాడు దుష్మనీని మాని, నన్ను సెమించు సెల్లి, నీకూ బావకి నేనంటే ఇంకా గౌరవమున్నది. నేనే పాగల్‌గాణ్ణి తొందరలో దుబాయ్‌కోతున్నా! ఇక్కడ నాకున్న ఆస్తి ఇల్లు అన్నీ నువ్వు బావా సూసుకోవాల అంటూ కండ్లల్ల నీళ్ళు నెట్టుకుని ఏడుస్తూ బాధపడ్తడు. అట్ల నువ్వు బాధపడకంటూ, ఆ మగడూ పెండ్లాలు ఆడు దుబాయ్ ఎరోప్లేయిన్‌లో ఎక్కేదాకా ఇమానాశ్రయంల వుండి వస్తరు.

ఆడు దుబాయ్ పోయినంక ఆని దోస్తాకడు పాత సెటిల్మెంటు దందా తాలూక పైసల్ ఇయ్యకపోతే వాటా

వెట్టనందుకు ఇలన్‌కి దుష్మనైతాడు. ఆని గెస్ట్‌హౌస్‌ల బాంబువెట్టి దాన్ని ఖరాబ్‌సేస్తడు. ఆ ముచ్చట తెల్సి హీరోయిన్‌పోరి లబోలబోమంటు మొత్తుకుంటుంది. ఆ కబుర్ అన్నకు దుబాయ్ పోన్‌చేపిచ్చి మగనితో చెప్పి స్తది. గా విలన్‌గాడు తన దోస్తు అట్లసెయ్యడు తన బావే పాతపగ పెట్టుకుని ఈ పనిసేసుంటడని అనుకుంటడు. అర్ధాంతరంగా ఇండియాకి ఉరుక్కుంటు అస్తడు. తీరా వచ్చినంక బావకాదు గీపని సేసింది తన దోస్తె సేపిచ్చినట్లు సమజయితది. హీరోయిన్ హీరోలు ఎట్లైతే ఇలన్ బావమర్దిని వప్పిచ్చి ఓ అనాథ పిల్లతో షాదీ జరిపిస్తారు. అల్లకి ఓ ఆడబిడ్డ పుడ్తది. ఆ పిల్ల పుట్టినంక ఆని రియల్‌ఎస్టేట్ బిజినెస్ మంచిగయితది. పాత పగలు జర తగ్గుతయ్! ఈలోపుల్ల మళ్ళీ బావా బామ్మర్దుల మధ్య ఓ పొలం జాగ కొనుగోలు సెయ్యడానికి పోటీ ఏర్పడ్తది. హీరో రేటు పెంచి కొనకుండా ఆగిపోతాడు. విలన్‌గాడు పౌరుషానికెళ్ళి పిలాటుగొని బయాన పైసల్ ఇస్తడు. అది గీవరకే గొడ్వల్ల ఉన్న స్థలమని ఇలన్‌కి నెమ్మదిమీద ఎర్కైతది. అప్పుల్లో కూరుకుని మిత్తికట్టలేక కిరాయింటికి మారుతాడు ఇలన్‌గాడు.

అన్నని జర సూసొద్దామని బయల్దేరిన సెల్లికి వదిన నీ మగని పుణ్యమా అంటూ మా జిందగీలిట్ల అగోరించి నయ్యి అని ఆమె గునుస్తుంది. అప్పుడు హీరోయిన్ పోరి పుట్టెడు దుఃఖంతో అన్న ఇంటి దగ్గర వదిన సేసిన అవ మానం ఇంటికొచ్చి భర్తకి ఇవరిస్తది.

ఆమె భర్త బామ్మర్ది ఇజ్జత్ కాపాడాలని వెళ్ళి పైసలివ్వ బోతే ఆడు అక్కర్లేదని, సెల్లినడ్డం బెట్టుకొని పైసల్

## చపలుడు

ఆ నల్లపిల్లను
నా కళ్ళు వెంటాడుతున్నాయి
రక్తవర్ణ ద్రాక్షలతో రూపొందిన
నీలి ముత్లా తల్లి ఆమె
అగ్నికొసలతో
నా రక్తంపై కొరడా ఝులిపిస్తున్నది

నేను
మిగతా ముద్దుగుమ్మల్తో వెళ్తున్నాను
శేతాంచలంతో
నడిచే అపరంజి మొక్కలా
యవ్వన నిక్షేపాలను
కదిలిస్తూ వెళ్తుందామె
అలా అలా తెరుచుకున్న నా నోరు
ఆమె వక్షోజాలను చేరుకొని
నెత్తుటి పిడుగుల్ని వర్షిస్తూ...

నేను అమ్మాయిల్తో కలిసి వెళ్తున్నాను
కాని నువ్వు!?
నేను నీ వంకకు రాకున్నా
కన్నెత్తి చూడకున్నా
నీకు దూరమైనా
నా రక్తస్పందనలు
సుతారపు ముద్దులు
నిన్ను చేరుతూనే వుంటాయి
ఓ నా అందాల నల్లపిల్లా!

పొడవైన దానా
చిన్నారి కూనా
నిండైన భామా
నడుం సన్నని లేమా
నువ్వు నా అనాకారి గిత్తవు
సొగసుకత్తెవు
మెరుస్తున్న రజతకాంతివి
గోధుమరంగుతో తళతళలాడే
భూశకలానివి
కడలి కెరటాలతో రూపొందిన
సాలభంజికవు
ఇవన్నీ
నా ఆలింగనం కోసమే
చుంబనోధృతి కోసమే
అవును
నా ఆత్మానందం కోసమే

పాబ్లోనెరూడా

డా॥ ఎన్.గోపి

తీసుకున్నానని దునియాల అందరనుకుంటరు. నా ఆస్తులు అమ్మి అప్పులు తీర్చేసినా! నీ పైసల్ వద్దని తిరగొట్టిండు. తాను సాయం పెయ్యబోయి బద్నామైనా నని హీరో అభిమానం దెబ్బతిని ఇంటికొచ్చి భార్యతో అక్కడ ముచ్చటసెబుతాడు. ఆర్థిక ఇబ్బందులవల్ల ఇలన్ గతంలోలా దోపిడీగాండ్లతో, నేర చరిత్ర గల్లోల్లతో పొలిటికల్ బ్రోకర్లతో తిరుగుతూ ఒక కేసులో చట్టానికి దొర్కిపోతాడు.

అప్పట్కే ఇలన్‌గాని భార్య మల్లీ గర్భవతైతది. ఎట్లైతే అసలు ఇసయం తెలుసుకుని, మంచి లాయర్‌ని పెట్టి తన బామ్మర్ది కేసులో నిర్దోషి అని నిరూపించి ఇడిపిస్తడు. నెలలు నిండకుండా ఆ బామ్మర్ది భార్యకు కడుపులో శిశువు చనిపోయి అబార్షన్ అయితది. తర్వాత ఆతంకమ్మి ఆమె కూడా సచ్చిపోతది.

ఖబరస్థాన్‌కి తీస్కపోయి కర్మకాండగట్ల జరిపిస్త రంతా! ఆడు ఇంట్ల ఆడదిక్కు లేక గరీబ్ పోరిని గదే పాన్ డబ్బావాలా కూతుర్ని మనువాడుతడు. అది పెద్ద కతర్‌నాగ్‌పోరి.ఇలన్‌గాన్ని బాగా గుడుంబా తాగిపిచ్చి అని తాలూకు మందుసైతి తాలుకు సొమ్ములు, పైసల్ పుట్టిం టికి జేరవేయిస్తుంటది. గప్పుడు ఇలన్‌గాడు పాగల్‌గాని లెక్క గడ్డాలు మీసాలు పెంచుకు తిరుగుతుంటడు. సేత్తున్న యాపారాలన్నీ కలిసొచ్చి హీరో కరోడ్‌పతి అయి తడు. గీడు బేకారై పూటకు టికాణలేని గరీబయి తడు. సెల్లి అన్న స్థితిసూసి ఎంతో మొత్తుకుంటది. మస్తుగ మగడు కార్లు, బంగ్లాలు కొని ప్రజాసేవ సేస్తుండు.

అన్న తిండి తిప్పల్ మంచిగలేక బాధపడ్తున్నాడని హీరోయిన్ అని కిరాయింటికి పొయ్యి అన్నా నేను నీకు పైసలిస్త, మంచిగ ఏన్నా బిజినెస్ సేసుకుబతుకు, కొత్త వదినమ్మ అరస బాగలేదనియిన్న, ఆమె తన పుట్టింటోల్లకి అన్నీ ఇంటినుంచి పంపి ఆల్లని పోసిస్తున్నదని అంటుండగానే ఆమె అక్కడికి అస్తది. ఆ ఇంటి ఆడబిడ్డ తనపూఇ ఉన్నవీ లేనివీ మగనికి సెబుతున్నదని కోపం అచ్చి హీరోయిన్‌ని చాచి లెంపకాయ కొడ్తది. విలన్ పెళ్ళాన్ని కొట్టి బండబూతుల్ తిట్టడం షురూచేస్తడు. వదిన అన్నలు సెల్లి సెల్‌పోన్ల విషయం సెప్పంగానే అక్కడికొచ్చి బావను బాది తమతో ఆ పోరిని తీస్కపోతరు. తను అన్నను సాకాలని పైసలిచ్చి ఒక సెంటర్‌లో హోటల్ బిజినెస్‌ను పెట్టేటందుకు సాయం అందిస్తది. ఆ బిజినెస్ దినాందినాం పెరిగి కొద్దిగా పైసల్ సంపాయిస్తడు.

మల్లీ ఆ దుష్మన్లు షరక్లై ఒకసరా సామూహికంగా

## కునుకు

**ను**వ్వోసారి బస్సులో కునుకు తీస్తున్నపుడు
సదవకాశమనుకున్న నీ చెవి జుమ్మా
కులుకుతూ బుగ్గని స్పర్శిస్తూంటె,
పొడవాటి జడ కుడిపక్కనుంచి ప్రియుడిచేతిలా
పెనవేసుకుని ఉంటె,
జడనుంచి వేరుపడ్డ వెంట్రుకలు రెండు
పెదాలను చుంబించడానికి చూస్తుంటె,
కంఠానికున్న డాలర్ లేచిపడుతూ
ఎదసంపదలో చేరడానికి ప్రయత్నిస్తుంటె,
నిర్జీవ వస్తువులు సైతం నీమీద
ప్రాణంపోసుకుని అతిక్రమిస్తూ ఉంటె,
నా కవిమనసు అప్రమత్తమై
ద్వేషంతో కలాన్ని పదునుపెడుతున్నది!!

*సోమ సురేశ్*

హోటల్‌మీద దాడిచేసి బాసండ్లు, టేబుల్స్, గిలాస్‌లు అన్నీ పాడుచేసి కరాబ్‌చేసిన్రు. ఆ గొడలో ఇలన్‌గాని కొత్తపెళ్ళాం తాలుకు బామ్మర్దులు కలుస్తారు. హీరో హీరోయిన్‌పోరి తన ప్రాపకంతో ఆ దుష్మన్లని, ఇలన్ బామ్మర్దులను అరెస్టు చేయించి అరదండాలేయిస్తడు.

ఇలాన్ కూతురి పోరి కాలేజీల ఇంటర్ సద్వుసద్వు తుంటది. ఒకదినాం దాని కళాసుమేట్ రౌడీషీటర్ కూతురి పోరివి నువ్వు, నీకీసద్వులెందుకే అని ఆటపట్టిం చిండు. అదే కాలేజీలో డిగ్రీసద్వే హీరో కొడుకు ఆడిని తన్ని మరదల్ని కాపాడుతడు. ఆ దినం నుంచి ఆల్లిద్దరూ మొహబ్బత్‌లో పడతరు. ఆ విషయం హీరోకి తెలుస్తది. వెంటనే బామ్మర్ది ఇంటికి పొయ్యి నీ బిడ్డను నాయింటి కోడలుగజేసుకుంట నీకిష్టమైతే అంటడు. గప్పుడా ఇలాన్‌గాడు అంతకన్నా నాకింకేంకావాలె అని పెండ్లికి ఔ అంటడు. పెళ్ళిసీన్‌తో కత కంచికి మనమింటికి అంది మైసమ్మ.

"అక్కా సిన్న సిన్న మార్పులు సేసి నేను నిన్నే కథకు రాలిగా ఎండితెర మీద జూపిస్తా! బాయ్" అంటూ బెల్ నొక్కాడు. బాయ్‌రాగానే మైసమ్మకోసం తెప్పించిన చీర జాకెట్, వెయ్యినూటపదహార్లు "సొమ్ము పళ్ళెంలో పెట్టి ఇస్తూ డ్రైవర్ అక్కను ఆల్లింటి దగ్గర దింపి నువ్వు జల్దీగా ఆఫీసుకురా అంటూ ఆర్డర్‌వేశాడు. మైసమ్మ ఎల్లోస్తానని బయల్దేరింది. గదీ మైసమ్మ చెప్పిన సైన్మాకత. ■